# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.20-03-2015 శుక్రవారము ఉదయం గం.10.30ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 18-03-2015.

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/323- ది.13-03-2015 శుక్రవారము ఉదయం గం.11.30 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/324- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **మోటూరి హనుమంతరావు కళ్యాణమండపము, శాంతినగర్‌ను** మొదటిసారిగా స్వాధీనము చేసిన తేది నుండి ఒక సంవత్సరకాలము లీజుకిచ్చుటకు గాను ది.06-02-2014న గల టెండరు కం బహిరంగ వేలము నోటీసును ది.07-02-2014న సాక్షి దినపత్రిక, సిటి ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.21-02-2014న టెండరు కం బహిరంగ వేలమును నిర్వహించడమైనది. సదరు టెండరు కం బహిరంగ వేలములో హెచ్చు పాటదారుడైన **జి.సుదర్శనరావు గారు** సంవత్సరమునకు అనగా ది 5-3-2014 నుండి 4-3-2015 వరకు అద్దె అనగా రూ.3,49,999/-లు మరియు సర్వీసు టాక్సు 12.36% చొప్పున రూ.43,260/-లు మొత్తము చెల్లించు పద్ధతిపై స్థాయీ సంఘము వారి తీర్మాను నెం.1648 తేది: 28-2-2014 ఆమోదించిన ప్రకారము లీజుదారుడు మొత్తము సొమ్ము చెల్లించియున్నారు.

ది 31-1-2015 తేదీ గల తన అర్జీలో సదరు కళ్యాణమండపము యొక్క లీజు కాలము పొడిగించవలసినదిగా కోరినారు.

ఇందుపై, లీజు కాలము ది 4-3-2015తో పూర్తి అయినందున అధికారులు ఆదేశముల ననుసరించి మరియొక మూడు సంవత్సరముల కాలమునకు అనగా ది 5-3-2015 నుండి 4-3-2018 వరకు లీజు కాలము పొడిగించి లీజు అద్దెను ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంచి రూ.4,66,654/-లు మరియు అమలులో ఉన్న సర్వీసు టాక్సుతో కలిపి సంవత్సరమునకు లీజుదారుడు లీజు మొత్తము చెల్లించవలసియున్నది.

కనుక, సదరు కళ్యాణమండపమునకు రోజుకు ఒక ఫంక్షనుకు గరిష్టముగా రూ.2250/-లు అద్దె వసూలు చేసుకొను నిబంధనపై, మరియొక 3 సంవత్సరముల కాలమునకు అనగా ది: 5-3-2015 నుండి 4-3-2018 వరకు లీజుకిచ్చు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc. N4-108583/2014).
(స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.318, తేది: 13-03-2015 నందు పరిశీలనార్థము వాయిదా వేయడమైనది).

3/325- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **శ్యామ్‌నగర్ జిమ్ కమ్యూనిటీ హాలును** స్వాధీనము చేసిన తేది నుండి ఒక సంవత్సరకాలముపాటు లీజుకిచ్చుటకు గాను ది.31-12-2014న గల టెండరు కం బహిరంగ వేలము నోటీసును ది.04-01-2015న ఈనాడు దినపత్రిక, సిటి ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.19-01-2015న టెండరు కం బహిరంగ వేలమును నిర్వహించడమైనది. సదరు టెండరు వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వ. నెం. | కమ్యూనిటీ హాలు యొక్క విస్తీర్ణము చ.అ. లలో | టెండరు దారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన సంవత్సరపు అద్దె రూ. | సీల్డు టెండరులో ఆఫరు చేసిన సంవత్సరపు అద్దె మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 1055.25 | **శ్రీ కట్టా శరత్ బాబు** | **60,000** | **61,500** | **62,000** | **15,000** | మొదటి హెచ్చుపాట దారుడు |
| 2 | | శ్రీ యస్.శంకర్ రెడ్డి | 60,000 | 60,500 | 61,000 | 15,000 | |

పై పట్టిక నందు శ్యామ్‌నగర్ జిమ్ కమ్యూనిటీ హాలునకు నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు మొత్తము రెండు టెండర్లు దాఖలు అయినవి. సదరు టెండరు కం బహిరంగ వేలము నందు **శ్రీ కట్టా శరత్ బాబు గారు** ఆఫీసువారు నిర్ణయించిన సంవత్సరపు అద్దె కంటే ఎక్కువగా రూ.2,000లు ఆఫరు చేసియున్నారు. సదరు కమ్యూనిటీ హాలునకు సంవత్సరానికి రూ.62,000లు అద్దె చెల్లించే పద్ధతిపై ఒక సంవత్సరమనకుగాను లీజుకు కేటాయించవచ్చును.

**సదరు టెండరుదారుడు టెండరు షెడ్యూలులోని ఖండిషన్ నెం.5 ప్రకారము 50% అనగా రూ.15,000లు డి.డి. నెం.996260, తేది.17-01-2015 మరియు రూ.16,000లు డి.డి.నెం.996300, తేది.22-01-2015 ల ద్వారా చెల్లించుట జరిగినది.**

కావున సదరు శ్యామ్‌నగర్ జిమ్ కమ్యూనిటీ హాలును రోజుకు ఒక ఫంక్షనుకు గరిష్టముగా రూ.250లు అద్దె వసూలు చేసుకొను నిబంధనపై, స్వాధీనము చేసిన నాటి నుండి ఒక సంవత్సర కాలమునకు లీజుకిచ్చు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc. N4-103209/2015)

(స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.319, తేది: 13-03-2015 నందు పరిశీలనార్ధము వాయిదా వేయడమైనది).

4/326- విజయవాడ నగరపాలక సంస్థలో 43 మంది ఫుల్‌టైమ్ కంటింజెంట్ వర్కర్లకు జి.ఓ.యమ్.యస్. నెం.171, ఫైనాన్స్ (పి.సి.3) డిపార్టుమెంటు ది:13-05-2010 ప్రకారము వేతనము పెంపుదల గురించి తగు నిర్ణయము చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరగా, స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.184, తేది:24-11-2014 నందు పూర్తి సమాచారములో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

సదరు తీర్మానము ప్రకారము తెలియజేయునది ఏమనగా విజయవాడ నగరపాలక సంస్థ వివిధ స్కూళ్లయందు 43 మంది స్వీపర్లు మరియు నైట్ వాచ్‌మెన్‌లుగా పనిచేయుచున్నారు. వారికి ప్రస్తుతము నెలకు రూ.2,600/- చొప్పున చెల్లించుట జరుగుచున్నది.

గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.212, తేది:22-04-1994 ప్రకారము ది:25-11-1993 నాటికి 5 సంవత్సరములు సర్వీసు పూర్తి అయిన సిబ్బంది (ఎన్.యమ్.ఆర్‌లు) సర్వీసు

రెగ్యులరైజ్ చేయడమైనది. మరియు ది:25-11-1993వ తేది నాటికి 5 సంవత్సరములు పూర్తి కాని వారిని ఫుల్‌టైమ్ కంటింజెంట్ వర్కర్లుగానే కొనసాగించడం జరుగుచున్నది. యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా విజయవాడ నగరపాలక సంస్థ వివిధ స్కూళ్లలో పనిచేయుచున్న 10 మంది ఫుల్‌టైమ్ కంటింజెంట్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయవలసినదిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త నందు కంప్లైంట్ నెం.761/12 కూడా దాఖలు చేయడమైనది. గవర్నమెంట్ వారితో కరస్పాండెన్స్ జరిగిన పిమ్మట, గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.1341, dt:13-12-2013 అనుసరించి కలెక్టరు గారి ఉత్తర్వుల ప్రకారము 10 మందికి మినిమమ్ వేజస్ చెల్లించవలసినదిగా ఆదేశించడం జరిగినది. ఆదేశముల ప్రకారము స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.1/215, తేది:20-12-2013 ప్రకారము మినిమమ్ వేతనము చెల్లించుట జరుగుచున్నది.

సదరు 43 మంది పార్టుటైమ్ సిబ్బంది 1998 సంవత్సరము నుండి 2009 వరకు నియమించడం జరిగినది. రిటైర్‌మెంట్లు, చనిపోయిన స్థానములలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయనందున వారి యొక్క సర్వీసులను ఫుల్‌టైమ్ కంటింజెంట్ వర్కర్లుగా ఉపయోగించుకోవటం జరిగినది. గవర్నమెంట్ వారి ఉత్తర్వుల జి.ఓ.యమ్.యస్.నెం.370, తేది:30-12-2010 ప్రకారము ప్రస్తుతము రూ.2,600/-లు చెల్లించుట జరుగుచున్నది.

సదరు 43 మంది ఫుల్‌టైమ్ కంటింజెంట్ వర్కర్లకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు జి.ఓ.యమ్.యస్.నెం.171, ఫైనాన్స్ (పి.సి.3) డిపార్టుమెంటు, తేది:13-05-2010 ప్రకారము మినిమమ్ స్కేలు అనగా 6700 + DA + HRA మరియు ఇతర అలవెన్సులు గాని లేక కలెక్టరు గారి ఉత్తర్వుల ప్రకారము మినిమమ్ వేజస్ చెల్లించవలెనో రోజుకు రూ.303/-ల చొప్పున ఏది చెల్లించవలెనో తెలుపవలసినదిగా ఆదేశముల కొరకు గవర్నమెంట్ వారికి ది:06-03-2015న లేఖ వ్రాయడమైనది. గవర్నమెంట్ వారి నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చు వరకు సదరు విషయము పై చర్యలు నిలుపుదల చేయవచ్చునని కోరుచూ స్థాయీ సంఘము వారికి తెలియజేయుచూ తగిన ఆదేశములు కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్‌సి.సి6-131142/2011)

5/327- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 ఇంజనీరింగ్ విభాగములో నీటి సరఫరా హెడ్ వాటర్ వర్క్సు నందు 5 యం.జి.డి., 16 యం.జి.డి., 8 యం.జి.డి., 11 యం.జి.డి., ప్లాంట్స్ నిర్వాహణ మరియు బూష్టర్స్, హెడ్ వాటర్ వర్క్సు నందు డ్రైనేజి పంపింగ్ స్టేషన్ మరియు త్రాగు నీటి నాణ్యతను పరిశీలించుటకు అవసరమయిన శ్వాశత సిబ్బంది సరపడా లేనందున క్రింద తెలియజేయబడిన కాంట్రాక్టు లేబరు అవసరమై ఉన్నారు.

| | | | | |
|---|---|---|---|---|
| హెడ్ వాటర్ వర్క్సు | - | స్కిల్డ్ లేబరు (ఐ.టి.ఐ) | - | 27 |
| | - | అన్ స్కిల్డ్ లేబరు | - | 44 |
| | | **మొత్తము** | - | **71** |

సదరు ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబరు సప్లయి ఎగ్రిమెంటు 31.03.2015 తో ముగియనందున, ది.01.04.2015 నుండి 31.08.2015 వరకు అనగా 5 నెలలకు గాను 71 మంది కాంట్రాక్టు లేబరు హెడ్ వాటర్ వర్క్సు మరియు బూష్టరు పంపులు నిర్వాహణ నిమిత్తం సప్లయి చేయుటకు తయారు చేసిన అంచనా ఖర్చు రూ.47,00,000/-లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E6-110678/2015)

6/328- సర్కిల్-2 పరిధిలో అజిత్‌సింగ్ నగర్ నందు మెస్సర్స్ రామ్‌కి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ వారి ద్వారా నిర్మితమైన 40 MLD సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ 3 సంవత్సరాల నిర్వహణ గడువు ది.31.05.14తో ముగియటంతో కార్పోరేషన్ వారికి అప్పగించినారు. అప్పటి నుండి 18 మంది కాంట్రాక్ట్ సిబ్బందితో ఇ.ఇ.-2 గారి ద్వారా నిర్వహించబడుతుంది. ప్రస్తుతమున్న కాంట్రాక్ట్ సిబ్బంది యొక్క కాల పరిమితి ది.31.03.15తో ముగియనున్నది. తదుపరి ది.01.04.2015 నుండి 31.03.2016 వరకు అనగా

1 సంవత్సర కాలము వరకు కాంట్రాక్ట్ సిబ్బందిని కొనసాగించుటకు వారి జీత భత్యములకు అగు వ్యయ వివరములు ఈ క్రింది విధముగానున్నవి.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | రోజులు | రేటు | సంవత్సరమునకు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | ఎలక్ట్రీషియన్ (ఐ.టి.ఐ.స్కిల్డ్) | 3 | 365 | 385.00 | 421575.00 |
| 2 | ఆపరేటర్స్ (ఐ.టి.ఐ.స్కిల్డ్) | 3 | 365 | 385.00 | 421575.00 |
| 3 | కెమిస్ట్ (స్కిల్డ్) | 1 | 365 | 385.00 | 140525.00 |
| 4 | మజ్దూర్ (అన్ స్కిల్డ్) | 8 | 365 | 319.23 | 932151.60 |
| 5 | వాచ్‌మెన్ (అన్ స్కిల్డ్) | 3 | 365 | 319.23 | 349556.85 |
| **మొత్తము** | | **18** | | | **2265383.45** |
| ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | | 107605.71 |
| ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | | 308318.69 |
| లేబర్ సెస్ @ 1% | | | | | 22653.83 |
| **మొత్తము** | | | | | **2703961.69** |

ఒక సంవత్సరము వరకు కావలసిన మొత్తము రూ.**27,03,961.69** = రూ.27.04 లక్షలు.

కావున సింగ్‌నగర్ 40 MLD STP నిర్వహణ కొరకు ది.01.04.15 నుండి 31.03.16 వరకు అనగా ఒక సంవత్సరమునకు సుమారు రూ.27.04 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.27.04 లక్షలు ఆమోదం కొరకు స్థాయీ సంఘము వారి ముందంచడమైనది. (ఆర్.సి.ఇ11-108465/2015)

7/329- సర్కిల్-3 పరిధిలో ఆటోనగర్ మరియు రామలింగేశ్వరనగర్ STPల నిర్వహణ కొరకు 2007 నుండి కాంట్రాక్టు సిబ్బందిని నియమించుచున్నాము. అప్పటి నుండి 17 మంది కాంట్రాక్టు సిబ్బందితో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-3 గారి ద్వారా నిర్వహించబడుతుంది. ప్రస్తుతమున్న కాంట్రాక్టు సిబ్బంది యొక్క కాలపరిమితి ది.31.03.2015తో ముగియనున్నది. తదుపరి ది.01.04.2015 నుండి 31.03.2016 వరకు అనగా ఒక సంవత్సర కాలము వరకు కాంట్రాక్టు సిబ్బందిని కొనసాగించుటకు వారి జీత భత్యములకు అగు వ్యయ వివరములు ఈ క్రింది విధముగా నున్నవి.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | రోజులు | రేటు | సంవత్సరమునకు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | ఎలక్ట్రీషియన్ (ఐ.టి.ఐ.స్కిల్డ్) | 6 | 365 | 385.00 | 843150.00 |
| 2 | లేబ్ అసిస్టెంట్ (స్కిల్డ్) | 2 | 365 | 385.00 | 281050.00 |
| 3 | మజ్దూర్ (అన్ స్కిల్డ్) | 9 | 365 | 319.23 | 1048670.55 |
| **మొత్తము** | | **17** | | | **2172870.55** |
| ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | | 102450.85 |
| ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | | 295757.68 |
| లేబర్ సెస్ @ 1% | | | | | 21728.71 |
| **మొత్తము** | | | | | **2592777.78** |

ఒక సంవత్సరము వరకు కావలసిన మొత్తము రూ. **25,92,777.78** రూ. 25.93 లక్షలు.

కావున ఆటోనగర్ మరియు రామలింగేశ్వర నగర్ STPల నిర్వహణ కొరకు ది.01.04.15 నుండి 31.03.16 వరకు అనగా ఒక సంవత్సరమునకు సుమారు రూ.25.93 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.25.93 లక్షలు ఆమోదం కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.

(ఆర్.సి.ఇఇ3-108467/2015)

8/330- విజయవాడ నగరపాలక సంస్థ అసిస్టెంట్ ఇంజనీరు-2 (ఎలక్ట్రికల్) సర్కిల్-3 పరిధి నందు గల 24 డివిజనులలో గల మంచినీరు మరియు భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసుకు సంబంధించి మోటార్లు మరియు పంపు హౌసులు నిర్వాహణ మరియు మరమ్మత్తులు స్కిల్డ్ కాంట్రాక్ట్ వర్కర్ల ద్వారా జరుగుచున్నవి. కౌన్సిల్ తీర్మానము నెం.7/273 తేది.26.03.2014 ప్రకారము ఈ క్రింది తెలిపిన కాంట్రాక్టు వర్కర్ల కాల పరిమితి 31.03.2015 తేది నాటికి ముగియుచున్నది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | 01.04.2015 నుండి 31.03.2016 వరకు | దినమునకు నిర్ణయించ బడిన వేతనము | అంచనా మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | III | యు.జీ.డి మెయింట్‌నెన్స్ కొరకు (స్కిల్డ్) వర్కర్లు 365 దినములు | | | |
| | | 01.04.2015 నుండి 31.03.2016 వరకు | | | |
| | | వాటర్ సప్లై మరియు యు.జీ.డి. స్కిల్డ్ | 18 మంది | 440.00 | 2890800.00 |
| | | **మొత్తము** | | | **2890800.00** |
| | | ఇ.యస్.ఐ @ 4.75% | | | 137313.00 |
| | | ప్రావిడెంట్ ఫండ్ @ 13.61% | | | 393438.00 |
| | | లేబర్ సెస్ @ 1% | | | 28908.00 |
| | | **మొత్తము** | | | **3450459.00** |
| | | **మొత్తము** | | | **34,51,000.00** |

కావలసిన మొత్తము - రూ. 34,51,000.00 = 34.51 లక్షలు

కావున పైన తెలిపిన విధముగా 01.04.2015 నుండి 31.03.2016 వరకు మంచినీరు మరియు భూగర్భ మురుగు నీటి పారుదల నిర్వహణ కొరకు స్కిల్డ్ కాంట్రాక్టు వర్కర్ల వేతనములు అంచనాలు తయారు చేయగా సుమారు రూ. 34.51 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వాహణకు వ్యయము రూ. 34.51 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయి సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.E.E.III-112555/2015)

9/331- విజయవాడ నగరపాలక సంస్థ అసిస్టెంట్ ఇంజనీరు-2 (ఎలక్ట్రికల్) సర్కిల్-3 పరిధి నందు గల 24 డివిజనులలోగల మంచినీరు మరియు భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసుకు సంబంధించి మోటార్లు మరియు పంపు హౌసులు నిర్వాహణ మరియు మరమ్మత్తులు అన్ స్కిల్డ్ కాంట్రాక్ట్ వర్కర్ల ద్వారా జరుగుచున్నవి. కౌన్సిల్ తీర్మానము నెం.7/273 తేది.26.03.2014 ప్రకారము ఈ క్రింది తెలిపిన కాంట్రాక్టు వర్కర్ల కాల పరిమితి 31.03.2015 తేది నాటికి ముగియుచున్నది.

| **క్రమ సంఖ్య** | **సర్కిల్ నెం.** | **పని వివరము** | **01.04.2015 నుండి 31.03.2016 వరకు** | **దినమునకు నిర్ణయించ బడిన వేతనము** | **అంచనా మొత్తము** |
|---|---|---|---|---|---|
| 1 | III | యు.జీ.డి మెయింట్‌నెన్స్ కొరకు (అన్ స్కిల్డ్) వర్కర్లు 365 దినములు | | | |
| | | 01.04.2015 నుండి 31.03.2016 వరకు | | | |
| | | వాటర్ సప్లై మరియు యు.జీ.డి. అన్ స్కిల్డ్ | 41 మంది | 276.67 | 4140367.00 |
| | | **మొత్తము** | | | **4140367.00** |
| | | ఇ.యస్.ఐ @ 4.75% | | | 196667.00 |
| | | ప్రొవిడెంట్ ఫండ్ @ 13.61% | | | 563504.00 |
| | | లేబర్ సెస్ @ 1% | | | 41404.00 |
| | | **మొత్తము** | | | **4941942.00** |
| | | **మొత్తము** | | | **49,42,000.00** |

కావలసిన మొత్తము - రూ.49,42,000.00 = 49.42 లక్షలు

కావున పైన తెలిపిన విధముగా 01.04.2015 నుండి 31.03.2016 వరకు మంచినీరు మరియు భూగర్భ మురుగు నీటి పారుదల నిర్వహణ కొరకు అన్ స్కిల్డ్ కాంట్రాక్టు వర్కర్ల వేతనములు అంచనాలు తయారు చేయగా సుమారు రూ.49.42 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు వ్యయము రూ.49.42 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయి సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E.E.-III/112544/2015)

10/332- విజయవాడ నగరపాలక సంస్థ అసిస్టెంట్ ఇంజనీరు-5 సర్కిల్-3 పరిధి నందు గల 11 డివిజనులలో గల భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసు నిర్వాహణ మరియు మరమ్మత్తులు కాంట్రాక్ట్ వర్కర్ల ద్వారా జరుగుచున్నవి. కౌన్సిల్ తీర్మానము నెం.5/271 తేది.26.03.2014 ప్రకారము ఈ క్రింది తెలిపిన కాంట్రాక్టు వర్కర్ల కాల పరిమితి 31.03.2015 తేది నాటికి ముగియుచున్నది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | 01.04.2015 నుండి 31.03.2016 వరకు | దినమునకు నిర్ణయించ బడిన వేతనము | అంచనా మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | III | యు.జీ.డి మెయింట్‌నెన్స్ కొరకు (అన్ స్కిల్డ్) వర్కర్లు 365 దినములు | | | |
| | | 01.04.2015 నుండి 31.03.2016 వరకు | | | |
| | | యు.జీ.డి. అన్ స్కిల్డ్ | 19 మంది | 276.67 | 1918706.00 |
| | | **మొత్తము** | | | **1918706.00** |
| | | ఇ.యస్.ఐ @ 4.75% | | | 91139.00 |
| | | ప్రొవిడెంట్ ఫండ్ @ 13.61% | | | 261136.00 |
| | | లేబర్ సెస్ @ 1% | | | 19187.00 |
| | | **మొత్తము** | | | **2290168.00** |
| | | **మొత్తము** | | | **22,91,000.00** |

కావలసిన మొత్తము - రూ. 22,91,000.00 = 22.91

కావున పైన తెలిపిన విధముగా 01.04.2015 నుండి 31.03.2016 వరకు భూగర్భ మురుగు నీటి పారుదల నిర్వహణ కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనములు అంచనాలు తయారు చేయగా సుమారు రూ.22.91 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వాహణకు వ్యయము రూ.22.91 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయి సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E.E.-III/11255/2012)

11/333- విజయవాడ నగరపాలక సంస్థ అసిస్టెంట్ ఇంజనీరు-5 సర్కిల్-3 పరిధి నందు గల 12 రిజర్వాయర్లకు మరియు 11 డివిజనులలోగల నీటి సరఫరా సర్వీసు నిర్వాహణ మరియు మరమ్మత్తులు కాంట్రాక్ట్ వర్కర్ల ద్వారా జరుగుచున్నవి. కౌన్సిల్ తీర్మానము నెం.5/271 తేది. 26.03.2014 ప్రకారము ఈ

క్రింది తెలిపిన కాంట్రాక్టు వర్కర్ల కాల పరిమితి 31.03.2015 తేది నాటికి ముగియుచున్నది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | 01.04.2015 నుండి 31.03.2016 వరకు | దినమునకు నిర్ణయించ బడిన వేతనము | అంచనా మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | III | వాటర్ సప్లై డిస్ట్రిబ్యూషన్ కొరకు (అన్ స్కిల్డ్) వర్కర్లు 365 దినములు | | | |
| | | 01.04.2015 నుండి 31.03.2016 వరకు | | | |
| | | వాటర్ సప్లై అన్ స్కిల్డ్ | 36 మంది | 276.67 | 3635444.00 |
| | | **మొత్తము** | | | **3635444.00** |
| | | ఇ.యస్.ఐ @ 4.75% | | | 172684.00 |
| | | ప్రావిడెంట్ ఫండ్ @ 13.61% | | | 494784.00 |
| | | లేబర్ సెస్ @ 1% | | | 36354.00 |
| | | **మొత్తము** | | | **4339266.00** |
| | | **మొత్తము** | | | **43,40,000.00** |

కావలసిన మొత్తము - రూ. 43,40,000.00 = 43.40

కావున పైన తెలిపిన విధముగా 01.04.2015 నుండి 31.03.2016 వరకు నీటి సరఫరా నిర్వహణ కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనములు అంచనాలు తయారు చేయగా సుమారు రూ. 43.40 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు వ్యయము రూ. 43.40 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయి సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.E.E.-III/112547/2015)

12/334- విజయవాడ నగరపాలక సంస్థ అసిస్టెంట్ ఇంజనీరు-6 సర్కిల్-3 పరిధి నందు గల 13 డివిజనులలోగల భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసు నిర్వాహణ మరియు మరమ్మత్తులు కాంట్రాక్ట్ వర్కర్ల ద్వారా జరుగుచున్నవి. కౌన్సిల్ తీర్మానము నెం.6/272 తేది.26.03.2014 ప్రకారము ఈ క్రింది తెలిపిన కాంట్రాక్టు వర్కర్ల కాల పరిమితి 31.03.2015 తేది నాటికి ముగియుచున్నది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | 01.04.2015 నుండి 31.03.2016 వరకు | దినమునకు నిర్ణయించ బడిన వేతనము | అంచనా మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | III | యు.జీ.డి మెయింట్‌నెన్స్ కొరకు (అన్ స్కిల్డ్) వర్కర్లు 365 దినములు | | | |
| | | 01.04.2015 నుండి 31.03.2016 వరకు | | | |
| | | యు.జీ.డి. అన్ స్కిల్డ్ | 19 మంది | 276.67 | 1918706.00 |
| | | **మొత్తము** | | | **1918706.00** |
| | | ఇ.యస్.ఐ @ 4.75% | | | 91139.00 |
| | | ప్రావిడెంట్ ఫండ్ @ 13.61% | | | 261136.00 |
| | | లేబర్ సెస్ @ 1% | | | 19187.00 |
| | | **మొత్తము** | | | **2290168.00** |
| | | **మొత్తము** | | | **22,91,000.00** |

కావలసిన మొత్తము - రూ.22,91,000.00 = 22.91 లక్షలు

కావున పైన తెలిపిన విధముగా 01.04.2015 నుండి 31.03.2016 వరకు భూగర్భ మురుగు నీటి పారుదల నిర్వహణ కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనములు అంచనాలు తయారు చేయగా సుమారు రూ. 22.91 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు వ్యయము రూ. 22.91 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయి సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.(Rc.E.E.-III/112553/2015)

13/335- విజయవాడ నగరపాలక సంస్థ అసిస్టెంట్ ఇంజనీరు-6 సర్కిల్-3 పరిధి నందు గల 12 రిజర్వాయర్లకు మరియు 13 డివిజనులలోగల నీటి సరఫరా సర్వీసు నిర్వాహణ మరియు మరమ్మత్తులు కాంట్రాక్ట్ వర్కర్ల ద్వారా జరుగుచున్నవి. కౌన్సిల్ తీర్మానము నెం. 6/272 తేది. 26.03.2014 ప్రకారము ఈ క్రిందితెలిపిన కాంట్రాక్టు వర్కర్ల కాల పరిమితి 31.03.2015 తేది నాటికి ముగియుచున్నది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | 01.04.2015 నుండి 31.03.2016 వరకు | దినమునకు నిర్ణయించ బడిన వేతనము | అంచనా మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | | వాటర్ సప్లై డిస్ట్రిబ్యూషన్ కొరకు (అన్ స్కిల్డ్) వర్కర్లు 365 దినములు | | | |
| | | 01.04.2015 నుండి 31.03.2016 వరకు | | | |
| | III | వాటర్ సప్లై అన్ స్కిల్డ్ | 39 మంది | 276.67 | 3938397.00 |
| | | **మొత్తము** | | | **393839700** |
| | | ఇ.యస్.ఐ @ 4.75% | | | 187074.00 |
| | | ప్రావిడెంట్ ఫండ్ @ 13.61% | | | 536016.00 |
| | | లేబర్ సెస్ @ 1% | | | 39384.00 |
| | | **మొత్తము** | | | **4700871.00** |
| | | **మొత్తము** | | | **47,01,000.00** |

కావలసిన మొత్తము - రూ. 47,01,000.00 = 47.01 లక్షలు

కావున పైన తెలిపిన విధముగా 01.04.2015 నుండి 31.03.2016 వరకు నీటి సరఫరా నిర్వహణ కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనములు అంచనాలు తయారు చేయగా సుమారు రూ.47.01 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వాహణకు వ్యయము రూ.47.01 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయి సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.E.E.-III/112551/2015)

14/336- శ్రీ పి. ప్రసాద్, క్లీనరు వారు ది.19-11-2014న గల అర్జీనందు తన తల్లి గారైన శ్రీమతి పి.బుచ్చమ్మ వారికి "COPD, HTN, DM+, LRTI, Normal LV Systolic function" చికిత్స నిమిత్తము ప్రవీణ్ కార్డియాక్ సెంటర్, విజయవాడ నందు ది.12-09-2014 నుండి ది.17-09-2014 వరకు హాస్పటల్ నందు ట్రీట్మెంట్ చేయించుకున్నట్లు తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.49,124/- రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ పంపగా, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.1393/MR/G6/2014, Dt.01-01-2015 నందు శ్రీ పి.ప్రసాద్, క్లీనరుకు రూ.35,716/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005 ననుసరించి సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.35,716/-లను (ముప్పై ఐదు వేల ఏడు వందల పదహారు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ పి.ప్రసాద్, క్లీనరు వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C3-155986/2014).

15/337- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.09-03-2015 నుండి ది.13-03-2015 తో ముగియు కాలములకు అక్కౌంట్స్ స్టేట్‌మెంట్, జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది.
(ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96(B2)

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి మరియు అందరు అధికారులకు,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

## స్థాయీ సంఘ ఛైర్మన్ మరియు మేయరు గారి ఆమోదముతో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

16/338- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఇరిగేషన్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారి సర్కిల్ కార్యాలయము ఆవరణలో గౌ॥ ముఖ్యమంత్రి గారి తాత్కాలిక క్యాంప్ ఆఫీసును ఏర్పాటు చేయుచున్నందున సదరు క్యాంప్ ఆఫీసునకు కావలసిన యు.జి.డి. లైనును వేయవలసినదిగా కలెక్టరు, కృష్ణా వారు ఆదేశములు ఇచ్చినందున సదరు గౌ. ముఖ్యమంత్రి గారి క్యాంప్ ఆఫీసునకు ప్రకాశం రోడ్డు నుండి 200 యమ్.యమ్.డయా యస్.డబ్ల్యూ.జి. పైపుతో యు.జి.డి. లైనును వేయుటకు అంచనాను తయారు చేయగా ఈ క్రింది విధముగా వచ్చియున్నది.

| వరుస నెం. | పని వివరము | అంచనా విలువ లక్షలలో | రిమార్కులు |
|---|---|---|---|
| 1. | గౌ॥ ముఖ్యమంత్రి గారి క్యాంప్ ఆఫీసునకు ప్రకాశం రోడ్డు నుండి 200 యమ్.యమ్.డయా యస్.డబ్ల్యూ.జి. పైపుతో యు.జి.డి. లైనులు వేయుట. | రూ.22.00 లక్షలు | |

కావున, పైన తెలిపిన అంచనాను అనగా రూ.22.00 లక్షలు స్థాయీ సంఘము వారి అనుమతికి లోబడి మంజూరు చేసిన శ్రీయుత మేయరు గారి చర్యకు ర్యాటిఫై చేయవలసినదిగా కోరడమైనది. (Rc.E.E.-3/112695/2015).

17/339- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఇరిగేషన్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారి సర్కిల్ కార్యాలయము ఆవరణలో గౌ॥ ముఖ్యమంత్రి గారి తాత్కాలిక క్యాంప్ ఆఫీసును ఏర్పాటు చేయుచున్నందున సదరు క్యాంప్ ఆఫీసునకు కావలసిన మంచినీటి సరఫరా పైపు లైనును వేయవలసినదిగా కలెక్టరు, కృష్ణా వారు ఆదేశములు ఇచ్చినందున సదరు గౌ. ముఖ్యమంత్రి గారి క్యాంప్ ఆఫీసునకు లబ్బీపేట ఇ.యల్.యస్.ఆర్., నుండి 110 యమ్.యమ్., డయా హెచ్.డి.పి.ఇ., పైపుతో వాటర్ లైనును వేయుటకు అంచనాను తయారు చేయగా ఈ క్రింది విధముగా వచ్చియున్నది.

| వరుస నెం. | పని వివరము | అంచనా విలువ లక్షలలో | రిమార్కులు |
|---|---|---|---|
| 1. | గౌ॥ ముఖ్యమంత్రి గారి క్యాంప్ కార్యాలయమునకు 110 యమ్.యమ్. డయా హెచ్.డి.పి.ఇ. పైపుతో వాటర్ లైను లబ్బీపేట ఇ.యల్.యస్.ఆర్., నుండి వేయుట. | రూ.34.70 లక్షలు | |

కావున, పైన తెలిపిన అంచనాను అనగా రూ.34.70 లక్షలు స్థాయీ సంఘము వారి అనుమతికి లోబడి మంజూరు చేసిన శ్రీయుత మేయరు గారి చర్యకు ర్యాటిఫై చేయవలసినదిగా కోరడమైనది. (Rc.E.E.-3/112693/2015).

18/340- విజయవాడ పట్టణ స్థాయి నుండి నగర స్థాయికి పెరిగినది. ఈ నగరమునకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల గ్రాంటుల సహాయముతో మరియు నగరపాలక సంస్థ నిధులతో ప్రజలకు కావలసిన మంచి నీరు, రోడ్లు, డ్రైన్లు, భూగర్భ మురుగునీరు, పాఠశాలలు, గ్రంధాలయములు, క్రీడా సంస్థలు, కమ్యూనిటీ హాల్స్ మొదలగు మౌళిక సదుపాయములు కల్పించుట జరుగుచున్నది.

గత సంవత్సరము రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర రాజధానిని విజయవాడ నగరము ప్రక్కనే అని ప్రకటించియున్నది. దీని వలన పట్టణములో జన విస్తరణ, నగర విస్తరణ త్వరితగతిన పెరుగును.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గ్రాంటులేకాక అదనముగా MPLADS, ACDP మొదలగు గ్రాంటులు కూడ లభించుచున్నవి. ఈ గ్రాంటులే కాక HUDCO, APUFIDC వంటి ఆర్థిక సంస్థల ద్వారా మౌళిక సదుపాయములు చేపట్టబడుచున్నవి. వీటన్నిటితో నగరములో మరింత

సౌకర్యవంతముగా మౌళిక సదుపాయములు కల్పించవలసియున్నందున కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము మరియు ఇతర ఆర్థిక సంస్థల నుండి నిధులు రాబట్టుట కొరకు అందు నిమిత్తం వివిధ విభాగములలో (సెక్టార్లు) తగిన DPR (Detailed Project Reports) తయారు చేయవలసియున్నది. ఈ సమగ్ర ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేయుటకు కావలసిన Consultancy ను నియమించుటకు ఈ కార్యాలయము నోటీసు నెం.CE-112335/2015, dt.16-03-2015 నందు టెండర్లు పిలుచుటకు శ్రీయుత మేయరు గారు స్టాండింగ్ కమిటీ అనుమతికి లోబడి మంజూరు చేసిన చర్యను ర్యాటిఫై చేయుటకు ఈ అంశమును స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.
(Rc.CE-112335/2015)

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

**పుర పరిపాలనా శాఖ**

నుండి
శ్రీ జి. నాగరాజు, బి.ఏ.,
అదనపు కమీషనర్ (జనరల్)
మరియు సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్మన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

తేది: 23-03-2015

ఆర్యా / ఆర్యాణి,

విషయము:- సమావేశములు - స్థాయీ సంఘము సాధారణ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

<<>>

ది.20-03-2015 శుక్రవారము ఉదయం గం.10.30ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ (FAC).

నకలు: డిప్యూటీ మేయరు గారికి.
,, : అందరు అధికారులకు.
,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

**ది.20-03-2015న శుక్రవారం ఉదయం గం.10.30ని.లకు జరిగిన**
**స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | | |
|---|---|---|
| 1/323 | - | ధృవీకరించడమైనది. |
| 2/324 | - | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 3/325 | - | కాలనీ వాసులతో చర్చించి, కాలనీ వాసులే నిర్వహించుకొనే విధముగా తగు చర్యలు తీసుకొనుటకు తీర్మానించడమైనది. |
| 4/326 | - | ప్రభుత్వము వారి ఉత్తర్వులు వచ్చు వరకు అంశము వాయిదా వేయడమైనది. |
| 5/327 నుండి 14/336 వరకు | - | ఆఫీసు సూచనను ఆమోదించడమైనది. |
| 15/337 | -- | రికార్డు చేయడమైనది. |

| **అదనపు అంశములపై తీర్మానములు** | | |
|---|---|---|
| 16/338 | -- | ర్యాటిఫై చేయడమైనది. |
| 17/339 | -- | ర్యాటిఫై చేయడమైనది. |
| 18/340 | -- | ర్యాటిఫై చేయడమైనది. |

సం./- జి. నాగరాజు,
అదనపు కమీషనర్ (జనరల్)
మరియు సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు స్థాయీ సంఘ ఛైర్మన్,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

// నకలు //

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండాలోని 15/337వ అంశమునకు అనుబంధము:- విజయవాడ నగరపాలక సంస్థ

ది.09-03-2015 నుండి 13-3-2015వ తేదితో ముగియు వారాంతాపు జమా ఖర్చు వివరములు

| వివరములు | 09-03-2015 నాటి ప్రారంబ సిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 13-03-2015 నాటికి అంత్యసిల్వలు |
|---|---|---|---|---|---|
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ | 52711875 | 86600659 | 139312534 | 35155051 | 104157483 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 69830374 | 0 | 69830374 | 0 | 69830374 |
| c) ఎస్క్రో అక్కౌంటు - యుబిఐ | 10806 | 0 | 10806 | 0 | 10806 |
| d) ఎస్క్రో అక్కౌంటు - హుడ్కో | 36347733 | 0 | 36347733 | 0 | 36347733 |
| 2) 13వ ఆర్థిక సంఘము | 167577167 | 0 | 167577167 | 0 | 167577167 |
| **3) ఇతరఫండ్సు** | | 0 | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 40805476 | 0 | 40805476 | 4582586 | 36222890 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 223365533 | 0 | 223365533 | 0 | 223365533 |
| c) ఎడ్యుకేషన ఫండ్స్ | 33147710 | 0 | 33147710 | 0 | 33147710 |
| d) ఐఎల్సియస్ఫండ్స్ | 850945 | 0 | 850945 | 0 | 850945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 1433127 | 0 | 1433127 | 0 | 1433127 |
| f) ఎస్జెఎస్ఆర్వై ఫండ్స్ | 30532441 | 0 | 30532441 | 0 | 30532441 |
| g) పావలా వడ్డీ | 10402425 | 0 | 10402425 | 0 | 10402425 |
| h)బాలికా సమృదియోజనా | 67750 | 0 | 67750 | 0 | 67750 |
| i) రాజీవ్ పల్లెబాట | 1579405 | 0 | 1579405 | 0 | 1579405 |
| j) రే | 319927 | 0 | 319927 | 0 | 319927 |
| k) ఎసిడిపి | 7429433 | 0 | 7429433 | 0 | 7429433 |
| l) రోడ్డు గ్రాంట్ | 46426679 | 0 | 46426679 | 1561420 | 44865259 |
| m)స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 27783359 | 0 | 27783359 | 0 | 27783359 |

| విజయవాడ నగరపాలక సంస్థ<br>ది09-03-2015 నుండి 13-03-2015వ తేదితో ముగియు వారాంతాపు జమా ఖర్చు వివరములు | | | | | |
|---|---|---|---|---|---|
| వివరములు | 09-03-2015 నాటి ప్రారంబ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 13-03-2015 నాటికి అంత్యనిల్వలు |
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| n) లబ్దిదారుల వాటా (జెఎన్ఎన్‌యుఆర్‌యం) | 18318000 | 0 | 18318000 | 0 | 18318000 |
| o) జాతీయపట్టణ జీవనోపాది పథకము(NULM) | 1360000 | 0 | 1360000 | 0 | 1360000 |
| p) జాతీయ మత్య అభివృద్ధి నిధులు (NFDB) | 547108 | 0 | 547108 | 0 | 547108 |
| q) వృద్ధాప్య పింఛనులు | 389063 | 0 | 389063 | 0 | 389063 |
| r) సోలార్ పవర్ ప్యాక్ | 1211205 | 0 | 1211205 | 60000 | 1151205 |
| s) ఉడా కాలనీ పనులు | 13275653 | 0 | 13275653 | 0 | 13275653 |

| ది.09-03-2015 నుండి ది.13-03-2015 వరకు<br>జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| జమలు | మొత్తం<br>రూ. |
| పన్నులు | 73310292 |
| ఇతర పన్నులు | 13290367 |
| **మొత్తం రూ.** | **86600659** |
| | |
| **ఖర్చులు** | |
| **కాంట్రాక్టు లేబర్ వేతనములు** | 2918185 |
| డ్వాక్వా | 901155 |
| కాంట్రాక్టు వర్కు బిల్లులు | 2677719 |
| ఎపియస్.పి.డి. సి లిమెటెడ్ డెవలప్‌మెంట్ చార్జీలు | 498510 |
| ఆయిల్ బిల్స్ | 1323433 |
| పి.ఆర్.ఓ.సెక్షన్ బిల్లులు | 22791 |
| సెక్రటరీసెల్ బిల్లులు | 11602 |
| ఇన్సూరెన్సు బిల్లులు | 181066 |
| ట్రెయినింగ్ ప్రోగ్రామ్ | 36250 |
| ఇ ఫైలింగ్ చార్జీలు | 5857 |
| ఇన్‌కమ్ ట్యాక్సు | 185054 |
| వ్యాట్ | 198470 |
| లేబర్‌సెస్ | 10378 |
| క్యూ సి చార్జీలు | 1958 |
| యస్.ఆర్.టి.ఎ. | 783 |
| డిపాజిట్లులు | 12889 |
| ఇ.యస్.ఐ | 286187 |
| ఇ.పి.యఫ్ | 1127764 |
| యు.బి.ఐ.టర్మ్ లోన్ | 24755000 |
| **మొత్తం రూ.** | **35155051** |

సం./- యం.వి. ప్రసాద్,
ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ (FAC),
నగరపాలక సంస్థ, విజయవాడ.